www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 సెప్టెంబర్ 2025
5



వైఎస్ఆర్

కరాటే విజేతలను అభినందించిన ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇటీవల హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్ 2025 నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు ప్రతిష్ఠాత్మకంగా పాల్గొని వివిధ విభాగాలలో మొత్తం 14 పతకాలను సాధించారు. అందులో 7 మెడల్స్ కడప విద్యార్థులు కైవసం చేసుకోవడం హర్షించదగ్గ విషయమని ఎస్‌పి ఇ.జి. అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన జెన్ షిటో ర్యూ కరాటే - దూ అసోసియేషన్ విద్యార్థులను, కోచ్ విజయ్, ఎస్‌పి తమ కార్యాలయంలో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే ఎంచుకుని మంచి ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, కోచ్ విజయ్, కోచ్ ఎన్. రామాంజనేయులు పాల్గొన్నారు.

వ్య.కా.స జాతీయ కౌన్సిల్ సమావేశాలను

జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్

కడప నగరంలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించబోయే వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లాలో సిపిఎం జమ్మలమడుగు, మైలవరం మండలాల కమిటీల విస్తృత సమావేశం సిపిఎం జమ్మలమడుగు మండల కార్యదర్శి జి.దాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ ప్రభుత్వ చైర్ పర్సన్ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శివదాసన్ , 22 రాష్ట్రాల వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న ఉద్యమకారులైన ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. 8న కడప కొత్త ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుండి, కోటిరెడ్డి సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ వరకు, వ్యవసాయ కార్మికుల భారీ ప్రదర్శన ఉంటుందని, అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే సర్కిల్లో బహిరంగ సభ నిర్వహిస్తారని చెప్పారు. 9,10 తేదీలలో దేశవ్యాప్తంగా వచ్చిన 200 మంది ప్రతినిధులు 29 రాష్ట్రాల్లో వ్యవసాయ కార్మికులు పడుతున్న కష్టాలు, బాధలు, కుల వివక్షతపై చర్చిస్తారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.మనోహర్, జి.శివకుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్, చేనేత ఉత్పత్తిదారుల సంఘం నాయకులు వి.శివనారాయణ, కొండయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్, సిఐటియు నాయకులు విజయ్, మున్సిపల్ నాయకులు శేఖర్, నాగన్న , రవి, వివిధ పార్టీలు, యువజన, కార్మిక, చేతి వృత్తిదారుల సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు, భారీ బహిరంగసభ పెద్ద ఎత్తున రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోవిందు, నాయకులు సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహిరంగసభ జయప్రదం కోసం కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నరసింహులు, అరవింద్ పాల్గొన్నారు.

అనంతపురంపై నెల్లూరు జట్టు విజయం



విజేతగా నిలిచిన నెల్లూరు జట్టు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ -23 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కె ఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో అనంతపురం జట్టుపై 160 పరుగుల తేడాతో నెల్లూరు జట్టు ఘన విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 239 పరుగులు చేసింది. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 242 పరుగులు చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 350 పరుగులు చేసింది. ఒక వికెట్ నష్టానికి 14 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 48.1 ఓవర్లలో 187 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమిని చవిచూసింది. ఆ జట్టులోని భార్గవ్ రాజు 45, అర్జున్ టెండూల్కర్ 44 పరుగులు చేశారు. నెల్లూరు జట్టులోని నారాయణ 3 అఖిల్ సాలుంకే 3 వికెట్లు తీసుకున్నారు.

వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన కడప, కర్నూలు మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో కడప జట్టు 374 పరుగులు చేసింది. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 314 పరుగులు చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో కడప జట్టు 80.0 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 297 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. ఆ జట్టులోని శివ కేశవ 66, ఆదిల్ హుస్సేన్ 58 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని సాయి సూర్య తేజా రెడ్డి 4 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు ఆట ముగిసే సమయానికి 3.0 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 40 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో కడప జట్టు ఆధిక్యత సాధించింది.



షాపింగ్ మాల్‌లో చీరలను వీక్షిస్తున్న సినీనటి అనసూయ


మదనపల్లెలో సినీనటి అనసూయ సందడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో సినీనటి అనసూయ సందడి చేశారు. శుక్రవారం సితార షాపింగ్ మాల్‌ను స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి ఆమె ప్రారంభించారు. అనసూయను చూడడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. యజమానులతో కలిసి సితార షాపింగ్ మాల్‌ని ప్రారంభించిన అనసూయ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన షాపింగ్ మాల్స్‌లో సితార షాపింగ్ మాల్ ఒకటన్నారు. ప్రశాంతతకు మారుపేరైన మదనపల్లి పట్టణంలో ఇటువంటి షాపింగ్ మాల్ ప్రారంభం కావడం శుభపరిణామమన్నారు. ఇక్కడ ప్రజలు తనపై చూపిన అభిమానం ఎన్నటికీ మర్చిపోలేనన్నారు. అనంతరం దుకాణ యజమానులు మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మదన పల్లి పట్టణంలో సితార షాపింగ్ మాల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో చిన్న పిల్లలు, పురుషులు, మహిళలకు పలు రకాల డిజైన్లలో దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. దుకాణం ప్రారంభం సందర్భంగా అనేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, అతి తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలు అందించడం మా దుకాణం యొక్క ప్రత్యేకతన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన అతిథులకు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, వైసిపి సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్, 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి, టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి, నాదెళ్ల విద్యాసాగర్, నవీన్ చౌదరి, వైసిపి ఎస్‌టి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున హాజరయ్యారు.

'మిట్స్'లో ఘనంగా ఓనమ్ పండుగ వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె




కేరళ సంప్రదాయ వేషధారణతో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఓనమ్ పండుగను విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ప్రోఛాన్సలర్ ఎన్. ద్వారకానాథ్ హాజరై మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ఒక్కో రాష్ట్రంలో జరుపుకునే పండుగలు ఆయా రాష్ట్రాల ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి, తెలంగాణలో బతుకమ్మ, బోనాలు, తమిళనాట దీపావళి ఎంత ప్రాచుర్యం పొందాయో, కేరళ రాష్ట్రానికి ఓనమ్ పండుగ కూడా అంతే ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. ఓనమ్ పండుగ సమానత్వం, ఐకమత్యం, సంతోషానికి ప్రతీకగా నిలుస్తుందని, విద్యార్థులు ఇలాంటి వేడుకల ద్వారా భారతీయ సంప్రదాయాల వైభవాన్ని తెలుసుకోవాలని ద్వారకానాథ్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేరళ సంప్రదాయాలకు అనుగుణంగా పూలతో అలంకరించిన పువ్వుల ముగ్గులు, సాంప్రదాయ నృత్యాలు, పాటలు, ఆటలతో వేడుకలను ఉత్సాహంగా జరిపారు. కార్యక్ర మంలో ఆర్ట్స్ అండ్ కల్చరల్ కో-ఆర్డినేటర్ వై.ప్రదీప్‌కుమార్, సాక్ కో- ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత్, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి పులివెందుల రూరల్

మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ వై.ఎస్. పురుషోత్తమరెడ్డి 7వ వర్ధంతిని పురస్కరించుకొని వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వెంకటేష్ నాయక్, బ్రదర్ రఘుకర్‌తో కలిసి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.. అనంతరం పురుషోత్తమరెడ్డి మనుమరాలు, కడపకు చెందిన ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ వింధ్య ఈసందర్భంగా వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పురుషోత్తమరెడ్డి కుటుంబ సభ్యులు బ్రదర్ రఘు కర్, వికలాంగుల సంఘం నాయకులు రఘునాథరెడ్డి, ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్ పాల్గొన్నారు.



డిప్యూటీ మాజీ సిఎంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సుభాన్‌బాషా

అంజాద్‌బాషాకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

మాజీ డిప్యూటీ సిఎం ఎస్.బి.అంజాద్ బాషాకు వికాస్ విద్యాసంస్థల అధినేత అల్ హజ్ సుభాన్ బాషా మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ నెల 27న కడప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మిలాద్ ఉన్ నబి నా తీయే మేహఫీల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అలీ అక్బర్, అజ్మతుల్లా ఖాన్, కోఆప్షన్ సభ్యుడు హరూన్ బాబు, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిత్య, కడప మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు ఫజల్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా గడ్డం అమర్‌నాథ్ యాదవ్

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం గుణకనపల్లె గ్రామానికి చెందిన గడ్డం అమర్ నాథ్ యాదవ్ పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎపి ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ నియమితులైన అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డిని శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలోనాయకులు సన్మానించారు. కేక్‌ను కట్ చేసి పలువురికి పంచారు. అనంతరం తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కమిటీ చైర్మన్ మారెడ్డిజోగిరెడ్డి, పులివెందుల జడ్‌పిటిసి మారెడ్డి లతను నూతనంగా ఎంపికైన వారు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిటెక్ రవికి ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటానని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.



జడ్‌పిటిసిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైంది

కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మూడు కోణాల విధానంలో (అండర్ స్టాండింగ్, ఇంటరాక్షన్, ప్రాక్టికల్ నాలెడ్జ్) పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సభా భవన్‌హాల్లో మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్వగురువులందరికీ ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు. త,న జీవితాన్ని తీర్చిదిద్దటంలో ముఖ్య పాత్ర పోషించిన శ్రీరామానుజాచార్యులు, పట్టాభి, హనుమంతు గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తోందన్నారు ప్రాక్టికల్ అంశాలను జోడించి విద్యార్థులకు పాఠశాలలో బోధించాలన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతోపాటు లీడర్ షిప్ క్వాలిటీస్ నేర్పించాలన్నారు. పిల్లలతో ఎమోషనల్‌గా ఉండాలన్నారు. ఉత్తమ పౌరులను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో పొరపాటు చేస్తే దాని ప్రభావం మొత్తం సమాజంపై ఉంటుందన్నారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం 2 సంవత్సరాలు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసిన రోజులు మరిచిపోలేనన్నారు. పిల్లల భవిష్యత్ ను తల్లిదండ్రులు టీచర్స్ లో పెడుతున్నారన్నారు. కాబట్టి పిల్లల జీవితాలను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలన్నారు. గురువులు నేర్పించిన విద్య,విలువలు ఎంతో గొప్పవన్నారు.విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించి ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ఉపాధ్యాయులు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత పిల్లల క్రమశిక్షణ, ఎదుగుదల అభివృద్ధి వంటి బాధ్యతలు గురువులు తీసుకుంటారన్నారు. ప్రతి రంగంలో అజ్ఞానాన్ని పారదోలి విజ్ఞానాన్ని అందించడంలో గురువుల పాత్ర ముఖ్య మైందన్నారు ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకంగా చేపట్టామన్నారు. జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా స్మార్ట్ కిచెన్ ప్రారంభించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వారికి దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్ర అకాడమీ బృందం చే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్, జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్,సర్వ శిక్ష అభియాన్ నిత్యానంద రాజు,జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హాజరతయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

వైద్య విద్యను ప్రయివేట్ పరం చేయడం తగదు

- సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్



మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ వైద్య కళాశాలలను, ఆరోగ్య సంరక్షణ సేవలను ప్రయివేటీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల నిర్మాణాన్ని, నిర్వహణను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పులివెందుల మెడికల్ కాలేజీలో 50 సీట్లు భర్తీ చేసేందుకు గత ఏడాది ఎన్ఎంసి అనుమతులు ఇచ్చినా కూటమి ప్రభుత్వం తిరస్కరించడం చేతకానితనానికి నిదర్శనమని చెప్పారు. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా వైద్య కళాశాలల్లో సీట్లు పెంచేందుకు జాతీయ వైద్య మండలిపై ఒత్తిడి తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వైద్య కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ప్రజల ఆరోగ్య హక్కును పరిరక్షించడంలో ప్రభుత్వ జవాబుదారీతనంపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. సీట్ల భర్తీలో ఎన్‌సిసి బి సర్టిఫికెట్ ప్రాధాన్యత కలిగిందని, కానీ దీని ఆధారంగా కాకుండా తక్కువ ప్రాధాన్యత కలిగిన సర్టిఫికెట్లకు సీట్లు కేటాయింపు చేసేందుకు వీలుగా విడుదల చేసిన జీవో 44ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్యను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. వైద్య కళాశాలల ప్రయివేటీకరణను ముక్తకంఠంతో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రయివేటు వైద్య కళాశాలల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతిని సిబిఐ ఇటీవల బహిర్గతం చేసిన నేపథ్యంలో ప్రజాప్రయోజనాలను కాపాడటానికి ఈ ప్రయివేటీకరణ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. వైద్య విద్యను ప్రయివేటీకరించడం వల్ల పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగిలిపోతుందన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

రేపు బాల్ బ్యాడ్మింటన్ జూనియర్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి - కడప: ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (వైఎస్ఆర్, అన్నమయ్య) జిల్లా స్థాయి జూనియర్స్(బాల బాలికలు) ఎంపికలు ఈనెల 7వ తేదీ జమ్మల మడుగు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కృష్ణమూర్తి, కార్యదర్శి జి.వెంకట రమణ తెలిపారు. ఈ పోటీల ఎంపికలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు. జూనియర్స్ ఎంపికలకు సంబంధించి 2006 జనవరి 2వ తేదీ తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. జూనియర్స్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు, క్రీడాకారిణులు అందరూ ఈ నెల 12, 13, 14వ తేదీలలో అనంతపురం జిల్లా బత్తలపల్లి మండలం రామాపురం గ్రామంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు, క్రీడాకారిణులు అందరూ తప్పనిసరిగా పుట్టిన తేదీ కలిగిన ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, పదవ తరగతి మార్క్స్ మెమో, 8 ఫొటోలు, డ్రెస్ కోడ్, షూ్యష్ వేసుకొని తప్పనిసరిగా సెలెక్షన్‌కి వచ్చేటప్పుడు అన్నీ తీసుకొని రావాలని పేర్కొన్నారు. అలాలేని పక్షంలో సెలెక్షన్స్‌కి అనుమతించరని తెలిపారు. మరిన్ని వివరాలకు 9490181104, 7036907303 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఎస్.ఉప్పలపాడు గ్రామ పెద్ద శ్రీనివాసులరెడ్డి ఉచిత భోజన వసతి కల్పిస్తారని తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో 18 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె: స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో టాప్ అకాడమీ సంస్థ ఆధ్వ ర్యంలో ప్రాంగణ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ విభా గాలకు చెందిన 18 మంది విద్యార్థులు రూ.3.05 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ ధీరజ్ తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత శిరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సి.మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

పెన్షనర్ల బాధ్యత ప్రభుత్వానిది : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కడప అర్బన్: ప్రభుత్వ పెన్షనర్స్ అందరు ప్రజలకు, ప్రభుత్వాలకు సంధాన కర్తలుగా ఉంటారని, రిటైర్డ్ అయిన తరువాత వారి బాగోగులు చూడాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కడప ఆఫీసర్ క్లబ్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. పెన్సనర్ల కోసం భవనాన్ని నిర్మించాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన అభ్యర్థనను పరిష్కరించాలని కడప జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు, కడప డివిజన్ రెవెన్యూ అధికారికి విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు నాగమునిరెడ్డి, సోమిరెడ్డి, సుబ్బనరసయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై పర్యవేక్షణ : ఎఇ

ప్రజాశక్తి - ముద్దనూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో నెల రోజుల నుంచి వరుసగా పది చోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలో కాపర్ తీగలు చోరీకి గురయ్యాయి. కడప - తాడిపత్రి ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లో కాపర్ తీగల చోరీకి యత్నించి ధ్వంసం చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యుత్ ఎఇ శ్రీనివాసులురెడ్డి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తెచ్చారు. విద్యుత్‌శాఖ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాత్రి విద్యుత్ ఎఇ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ముద్దనూరు, మంగపట్నం, బొందలకుంట గ్రామాల్లోని సబ్ సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ యోగానంద రెడ్డి, కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి పర్యవేక్షించారు.

ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిని బెదిరించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కామనూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి, పామిడి మండలాల పరిధిలోని ఐదు గ్రామాల్లో సోలార్ విండ్ పవర్ ప్లాంట్లను రెన్యు విక్రమ్ అనే సంస్థ ఏర్పాటు చేస్తుందని, దీనికి లీజు పద్ధతిలో దళారుల చేత అధికార పార్టీ నేతలు బెదిరింపులతో భూ సేకరణ సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బేతేపల్లి తదితర భూ నిర్వాసిత గ్రామాలలో పరిశీలనకు రైతులతో కలిసి వెళ్లిన ఎపి రైతు సంఘం నాయకులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఫోన్‌లో రాయడానికి వీలుకాని పదజాలంతో బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. ఎమ్మెల్యే దిగజారుడు తనానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. చేతనైతే భూములు కోల్పోయిన రైతులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసింది పోయి, రైతులను కష్ట నష్టాలకు గురి చేసే పెట్టుబడి దారులకు కొమ్ము కాయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి వారిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే, ప్రజలు తిరగబడే రోజు అతిత్వరలోనే వస్తుందని హెచ్చరించారు. ఫ్యాక్షనిజాన్ని మరలా ముందుకు తెచ్చి ప్రజల్ని అణచివేస్తామంటే సహించే రోజులు పోయాయన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్షమాపణలు చెప్పాలని డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను బర్తరఫ్ చేయాలన్నారు.


ప్రీమియంపై జిఎస్‌టి రద్దు హర్షణీయం

ప్రజాశక్తి- కడప అర్బన్ : కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18 శాతం జిఎస్‌టిని రద్దు చేయడం పట్ల ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల 22 నుంచి జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయడం పాలసీదారులకు మేలు చేకూరుతుందని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఎఐఐఇఎ నాయకత్వంలో తాము చేసిన అవిరామ ప్రచారం, కూడగట్టిన ప్రజల మద్దతు ఈ విజయానికి కారణమని అన్నారు. జిఎస్‌టి రద్దు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అవధానం శ్రీనివాస్, అక్బర్‌బాషా, రాజు, వారిజాతమ్మ, పర్వీన్, రత్న కిషోర్, చిన్నయ్య, సాదక్, శీను, గౌస్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం కోసం వినతి

ప్రజాశక్తి - కడప

రజకులకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని జిల్లా రజక సంఘం అధ్యక్షులు చేలో రవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చేలో రవి మాట్లాడుతూ కడప నగరంలోని బాలాజీ నగర్ ,రైతుబజార్ ప్రక్కన సర్వే నంబర్ 71/1 గత 50 ఏళ్లుగా దోబీఘాట్ ఉన్న స్థలంలోనే పునర్నిర్మాణం కోసం 2018లో దోబీఘాట్ కోసం రూ. 5,50,000 నిధులుమంజూరు చేశారని తెలిపారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాక 20 సంవత్సరాలుగా జీవిస్తున్న స్థానికులు కోర్టు కెళ్ళి పనులు చేయకుండా స్టే తెచ్చుకున్నారు అన్నారు. ఇంతవరకు ఆ స్టే ఏ పరిస్థితిలో ఉందో అర్థం కావడం లేదని చెప్పారు.దోబీఘాట్‌పై స్టేను ఎత్తివేసి ఆ స్థలంలో రజకులకు కమ్యూనిటీ భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

రైతులకు అండగా ఉందాం : వైసిపి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రైతులకు అండగా ఉండి వారి సమస్యలకు పరిష్కారం లభించేలా కృషి చేద్దామని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో పెద్దముడియం, మైలవరం, జమ్మలమడుగు మండలాలకి చెందిన వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున వచ్చిన నాయకులతో మాట్లాడుతూ రైతన్నలకు కష్టాలను కలిగిస్తున్న కూటమి ప్రభుత్వం వ్యవహారం తగదన్నారు. వీటి కోసమే ఈ నెల 9న ఆర్డీఒకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేస్తామని అందుకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి భూమిపూజ

ప్రజాశక్తి - వల్లూరు

వల్లూరు మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె, కొప్పర్తి వెళ్లే రహదారిలో రైల్వే ట్రాక్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జికి శనివారం భూమి పూజ నిర్వహిస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు నాగేశ్వర్రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమి పూజకు ముఖ్య అతిథులుగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేస్తారన్నారు. కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నాలని చెప్పారు.

ట్రిపుల్ఐటిలో యూనివర్సిటీ పోడ్కాస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయ ఆర్కె వ్యాలీ ట్రిపుల్ఐటి క్యాంపస్లో యూనివర్సిటీ పోడ్కాస్ట్ను ప్రారంభించారు. శుక్రవారం క్యాంపస్లోని కెరీర్ డెవలప్మెంట్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కో- ఆర్డినేటర్ నందిగం సత్యానందరావు ఆధ్వర్యంలో నిజమైన చర్చలు, నిజమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచం అనే పేరుతో యూనివర్సిటీ పోడ్కాస్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆన్ లైన్లో యుఎస్ఎ నుంచి సీనియర్ మైక్రోసాఫ్ట్ వేర్ ఇంజనీర్గా పని చేస్తున్న మధుసూదనరెడ్డి విద్యార్థులకు ప్రస్తుతం ఐటి రంగంలో ఉన్న అవకాశాలు, అవసరమయ్యేటువంటి నైపుణ్యాలు గురించి వివరించారు. ప్రతి నెల రెండు సెషన్లు నిర్వహించే ఈ పోడ్కాస్ట్ ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ పి. రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డిని వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి పరామర్శించారు. ఇటీవల జయరామిరెడ్డి ఆరోగ్య రీత్యా సర్జరీ చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆయన్ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ఎక్కువగా శ్రద్ధ పెట్టాలని చెప్పారు. పరామర్శించిన వారిలో టిడిపి నేతలు మహమ్మద్ ఇనాయతుల్లా, వేమా కుమార్, వార్డు మెంబర్ వెంకటేష్ తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై కమిషనర్కు వినతి

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీలో నెలకొన్న పలు సమస్యలు తీర్చ వేశాయని, వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్ఛార్జి ధ్రువ కుమార్రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో డ్రైనేజీ, వీధిలైట్ల కొరత అధికంగా ఉన్నాయని చెప్పారు. వీధుల్లో కుక్కలు, ఆవుల బెడద ఎక్కువగా ఉందని, ఆవులను గోశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పట్టణంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని కొన్ని వార్డులలో రెండు మూడు రోజులకు ఒకసారి నీరు వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ మున్సిపాలిటీకి సంబంధించి రూ. 26 కోట్లకు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జ్ బిటెక్ రవి ఆధ్వర్యంలో టెండర్లకు నివేదికలు పంపామని చెప్పారు. నిధులు వచ్చిన వెంటనే పనులన్నీ పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పులివెందుల మండల ఉపాధ్యక్షులు భోగాల ఖాదర్, నాగరాజు, వినయ్, ఆదిల్, ఫయాజ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పెన్నా నదిలో దూకి వృద్ధ దంపతుల ఆత్మహత్య

ప్రజాశక్తి-చెన్నూరు



వెంకట సుబ్బయ్య, నాంచారమ్మ

స్థానిక పడమటి వీధికి చెందిన ఆవుల వెంకట సుబ్బయ్య (84) ఆవుల నాంచారమ్మ (76) పెన్నా నదిలో దూకి ఆత్మహత్య చేసు కున్నారు. పోలీసుల వివరాల మేరకు.. వృద్ధ దంపతులు ఈనెల 3 నుంచి కనిపించడం లేదని వారి కుమారుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. వారు వృద్ధ దంపతుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం సిద్ధవటం మండలం మాచుపల్లి వద్ద పెన్నా నదిలో దంపతుల మృతదేహాలు లభ్యమైనట్లు సమాచారం అందుకున్న ఏఎస్ఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాలను వెలికి తీశారు. సంఘటనా స్థలం సిద్ధవటం పరిధిలోకి రావడంతో మృతదేహాలను సిద్ధవటం పోలీసులకు అప్పగించారు. అనారోగ్య కారణాలు, చిన్నపాటి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి కలిగి తమ బిడ్డలకు భారం కాకూడదు అన్న ఉద్దేశంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. మరణంలోనూ వీడని బంధం అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

మద్యం దుకాణంలో చోరీ

ప్రజాశక్తి- ఖాజీపేట

మండల పరిధి సర్వర్ఖాన్పేటలోని ఓ మద్యం దుకాణంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. దుకాణం వెనుక వైపున ఉన్న తలుపును పగలగొట్టి లోనికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఈ చోరీ ఘటనలో ఐదు కేస్ల మద్యంతో పాటు కొంత నగదు చోరీకి గురైందని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ. లక్ష విలువైనవి మద్యం, నగదు చోరీకి గురైందన్నారు. పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టారు. సిసి కెమెరాలు నమోదు అయిన దృశ్యాలను పరిశీలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులను త్వరగా గుర్తించి చర్యలు తీసుకోవాలని యజమాని నెల్లూరప్ప యాదవ్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - వల్లూరు

మండల పరిధిలోని జంగంపల్లి గ్రామ సమీపన ఇసుక ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. శుక్రవారం కడపకు ఇసుక తరలిస్తున్న క్రమంలో పైడి కాలువ క్రాస్ వద్ద రాగానే ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్కి తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానికులు అతన్ని 108 వాహనం ద్వారా కడప రిమ్స్కు తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటనపై దర్యాప్తు చేస్తామన్నారు.

సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు : ఎమ్మెల్సీ



కడప అర్బన్ : సన్మానం పొందిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

సమాజాన్ని సన్మార్గంలో నిలబెట్టే వారే ఉపాధ్యాయులని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆఫీసర్స్ క్లబ్ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో రిటైర్డ్, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులను, అధ్యాపకులను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సన్మానించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎమ్మెల్సీతో పాటు డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, ఆర్డిఒఇ జాన్ ఇర్విన్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. ఎంతోమంది పాఠశాలను శుభ్రం చేస్తూ ఉన్నారని తెలిపారు. సొంత డబ్బులు ఖర్చు చేసి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. డిఆర్ఒ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఊరితోపాటు, సమాజాన్ని మార్చే శక్తి వారికి ఉందని తెలిపారు. ఆర్డిఒ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ఎంతో గర్వంగా నిర్వహించుకునేదిఉపాధ్యాయ దినోత్సవమని చెప్పారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే మార్గదర్శకులని పేర్కొన్నారు. కార్యక్రమంలో జానమద్ది విజయ భాస్కర్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. **పోతుల చిన్న ఓబుల్రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో..** ఉపాధ్యాయులు తరగతి గది సవాళ్లు అధిగమించాలని ఒంటిమిట్ట మండల విద్యాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. పోతుల చిన్న ఓబుల్రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ల్ ట్రస్టు, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం నగరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్టిఎస్ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ఠ సేవలు అందిస్తున్న వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు థేరేసమ్మ, సుశీల, సుజాత, మమత, డాక్టర్ జి.వి. సాయిప్రసాద్, సుందర్రాజు, మధుసూదన్, శ్యాంసుందర్, వెంకట సుబ్బయ్య, ఎం. కేశవరెడ్డి, శ్రీనివాసులు, నరసింహమూర్తి, శివప్రసాద్, వెంకట నాయుడు, రాజేంద్రలతోపాటు పాత రిమ్స్ వైద్యులు సుమధుర, పర్యాటక ఫోటోగ్రాఫర్ గొబ్బూరి కోటేశ్వరరావు, గంగాధర్ను దుశ్శాలువలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. **జెవివి ఆధ్వర్యంలో..** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ఖాసింహుల్లి, గోపీనాథ్, శివప్రసాద్, తులసి రామకృష్ణ, స్కౌట్ మాస్టర్ వెంకటసుబ్బయ్య, భాకరా పేట జడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయు లు లక్ష్మి కేసమ్మను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెవివి ప్రధాన కార్యదర్శి శివరాం, అధ్యక్షులు సమీర్ బాషా, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, గౌరవ సలహాదారులు పిళ్లా కుమారస్వామి రెడ్డి పాల్గన్నారు. **పవన్ కాన్సెప్ట్ స్కూల్లో...** నగరం అక్కాయపల్లి, శాస్త్రి నగర్ లో ఉన్న పవన్ కాన్సెప్ట్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా పవన్ స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగి రామిరెడ్డి, ఉపాధ్యాయ దినోత్సవ గూర్చి, సర్వేపల్లి రాధ కృష్ణ గొప్పతనం గురించి చక్కగా పిల్లలకు వివరించారు. తరువాత ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప : ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శకుడు అని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేడుకలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అంకాల నాగరాజు, శివరామకృష్ణ, రమేష్ యాదవ్ పాల్గొన్నారు. బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కడప అర్బన్ : హెలెన్ కెల్లర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కడప సిటీ : ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లె మండల పరిషత్ అప్పర్ ప్రాథమి పాఠశాలలో పనిచేస్తున్న సౌభాగ్యలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. గురుపూజోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సభా భవనంలో నిర్వహించిన సమావేశంలో్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , ఎస్పి అశోక్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

కాశినాయన : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన మండల పరిధిలోని రెడ్డి కొట్టాల ఎస్టి కాలనీలోని ఎంపిపి స్కూల్ ఎస్జిటిగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఎన్. రాధికను కడపలో కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఆమెకు ఒక ప్రశంసా పత్రం కూడా అందజేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ తాను వృత్తి ధర్మంతోపాటు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేసినందుకు కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుని సన్మానం పొందడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇలాంటి ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు.

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ – 3160 ఆధ్వర్యంలోతరుపున ఉపాధ్యాయు దినోత్సవం వేడుకలను రోటరీ సహాయ గవర్నర్ కె.మురళి ధర రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, సెక్రటరీ సంజీవ రాయుడు, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ దినోత్సవం (టీచర్స్ డే) సందర్భంగా జమ్మలమడుగు ప్రాంతంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఉపాధ్యాయులును గుర్తించి వారిని శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ ఉపాధ్యక్షులు బి.రఫీ రోటరీ క్లబ్ పెద్దలు, పార్థ సారథి, చంద్ర మౌళి, శ్రీనివాసులు, తిరుపతయ్య, సూర్య నారాయణ, గోపాలకృష్ణ, రాజారత్నం పాల్గొన్నారు.



కడప సిటీ : సన్మాన పొందుతున్న టీచర్ సౌభాగ్య లక్ష్మి

ఖాజీపేట : మండలంలోని కొత్త నెల్లూరు సమీపంలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి , ఉపాధ్యాయ బృందం కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ సరస్వతి, కరస్పాండెంట్ సుబ్బారెడ్డి ఉపాధ్యాయ దినోత్సవ ఆవశ్యకత గురించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు పాదవందనం నిర్వహించారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

దేశ మొదటి ఉప రాష్ట్రపతి, భారత రాజకీయవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు సందుల నాగ శివారెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టేం శ్రీరాముల యాదవ్, మైదుకూరు నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు తుట్టే రాము యాదవ్, మండల ఐటిడిపి అధ్యక్షులు చిత్రాల ఏసుపాదం, శ్రీనివాసపురం కృష్ణ యాదవ్, లక్కు పుల్లారెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లె : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డిని ఘనంగా సత్కరించారు. భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇటాక్), లయన్స్ క్లబ్ అఫ్ అన్నమయ్య, కడప సంయుక్త ఆధ్వర్యంలో గురువును సత్కరించారు. ఈనేపథ్యంలో కడప ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డిని సత్కరించి మెమోంటోను అందజేశారు. విద్య రంగంలో చక్రపాణిరెడ్డి చేసిన సేవలు చాలా అమోఘమని ఆమె అన్నారు. గురువుల వద్ద విద్యా బుద్దులు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడమే గురువులకు నిజమైన సంతోషమని చెప్పారు.



కాశినాయన : కలెక్టర్ను ఉత్తమ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులు రాధిక

భారతీయ సంస్కృతి గురువులకు విశిష్ట స్థానం కల్పించిందని, గురువులను గౌరవించడం ఉత్తమ సంస్కారానికి నిదర్శనమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పెండ్లిమర్రి మండలం ,గుర్రాల చింతలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు వై.వి.మునీశ్వర్ రెడ్డిని, వేంపల్లి రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చప్పిడి శిరీషను, వేంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ బి గోపాల్ నాయక్ను, అలిరెడ్డిపల్లె సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు సి.జి గోవర్ధన్ను ఘనంగా సన్మానించి వారికి గొడుగులు బహూకరించారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న పోచంరెడ్డి పద్మనాభరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఆయనకు ఉత్తమ అవార్డును జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు జయప్రకాష్ రెడ్డి, సూర్యచంద్రారెడ్డి,భాస్కర్ రెడ్డిమాట్లాడుతూ విద్యాభివృద్ధికి చేసిన కృషి, పదవ తరగతి ఫలితాల్లో సాధించిన విశిష్ట విజయాలు, ఆధునిక లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు, పాఠశాలలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు రెడ్డికి ఉత్తమ అవార్డు ఇవ్వడం ఎంతో శుభ పరిణామం అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు సాధించిన ఘనత సింహాద్రిపురం పాఠశాలకు రావడం ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

ప్రొద్దుటూరు : విద్యా బోధనతోపాటు మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దడమే భారతీయ గురువుల ప్రత్యేకత అని సంస్కృతి సేవా సమితి కార్యదర్శి వంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శుక్రవారం సమితి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ బాలేపల్లి రవిశంకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, అరకటవేముల హరినారాయణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయ మోహన్ రెడ్డి, భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల కొండయ్య, ఉపాధ్యక్షుడు సాయికుమార్, కోశాధికారి భోగా గంగాధర్, జిల్లా అధ్యక్షుడు బత్తల వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, రామిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న తుపాకుల శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల దినోత్సవం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీలు రామ్ గోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఈ అవార్డును అందుకున్నారు. శ్రీనివాసులుకు అవార్డు రావడంతో తోటి ఉపాధ్యాయులు, మండల కేంద్రంలోని స్నేహితులు, బంధువులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



వేంపల్లి : చక్రపాణిరెడ్డిని సన్మానిస్తున్న కడప ఎమ్మెల్యే మాధవి

'మిలాద్-ఉన్-నబి' భారీ ర్యాలీ

ప్రజాశక్తి - కడప అర్బన్

మానవ మహోపకారి, ప్రపంచ మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సొల్లల్లాహు అలైహి వసల్లం జయంతిని పురస్కరించుకొని మిలాద్- ఉన్- నబి సందర్భంగా శుక్రవారం కడప నగరంలో ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అల్లాహ్ ఆదేశించిన శాంతి ప్రవచనాలు, మహా ప్రవక్త నిర్దేశించిన శాంతి గురించిన నినాదాలు వారు చేశారు. అనంతరం మతగురువులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సొల్లల్లాహు అలైహి వ సల్లం వారు ప్రవచించిన శాంతి సందేశాలు, వాటి ద్వారా సర్వమానవాళికి కలిగే మహా ప్రయోజనాలు వంటి వాటిని ఉద్బోధించారు. ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, వైసిపి పార్టీ నగర అధ్యక్షుడు అంజద భాషా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత అమీర్ బాబు, ఇతర పార్టీల నేతలు, ముస్లిం మైనార్టీలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** మహమ్మద్ ప్రవక్త జీవిత కాలంలో చేసిన సూచనలు, మార్గ దర్శకాలు ప్రపంచానికే దిశా నిర్దేశంగా ఉన్నాయని జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. శుక్రవారం మొహమ్మద్ జయంతి సందర్భంగా సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జామియా మసీదు నుంచి గురువులు సయ్యద్షా నూరుల్లా భాషా ఖాద్రి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, అర్బన్ సీఐ నరేష్ బాబు, పీఠాధిపతితో పాటు గడ్డా మసీదు ముస్లిం సోదరులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది ముస్లిం సోదరులు చిన్నారులు అందరూ కలిసి ప్రవక్త పై నినాదాలు చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ముందుగా జామియా మసీదు వద్ద పేదలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, హజ్ కమిటీ మాజీ చైర్మన్ గౌస్లాజం, మున్సిపాలిటీ కో- ఆప్షన్ సభ్యులు దఫేదార్ ఫయాజ్బాషా, కౌన్సిలర్ ముల్లా జానీ, ముస్లిం మైనారిటీ నాయకులు బేపారి మహమ్మద్ రఫీ షేక్ ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా, మాలిక్ బాషా, పటాన్ లియాస్ ఖాన్, జామియా మసీదు గురువులు, అర్బన్ సిఐ నరేష్ బాబు, ముద్దనూరు సిఐ దస్తగిరి రెడ్డి, ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు. **కమలాపురం :** మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని పట్టణంలో శుక్రవారం మిలాన్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా యువ నాయకుడు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుని విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యమన్నారు. అలాగే సర్వ మానవ ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మతపెద్దలు పాల్గొన్నారు.



జమ్మలమడుగులో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిములు

చంద్రశేఖర్రెడ్డి హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి - వల్లూరు

మండల పరిధిలోని ఓబాయపల్లి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన చంద్రశేఖర్రెడ్డి వెజ్ హోటల్ను శుక్రవారం ఉదయం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ప్రారంభించారు. యాజమాన్యం గడికోట సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా కస్టమర్లకు రుచికరమైన, శుద్ధమైన, నాణ్యమైన వెజిటేరియన్ ఆహార పదార్థాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని గడికోట సుబ్బారెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హోటల్ ప్రారంభానికి పుత్తాను ఆహ్వానిస్తున్న నాయకులు, యాజమాన్యం

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 232/2021

పి. వెంకట సుబ్బారెడ్డి, S/o సుబ్బారెడ్డి, హిందూ, డోర్ నెం.26/912, నాగేంద్రానగర్, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...వాది

Vs

వి. గురుప్రసాద్ రెడ్డి, S/o ఓబుల రెడ్డి, హిందూ, ఫ్లాటు నెం.303, శ్రీలక్ష్మిటవర్స్, టి.బి.రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...ప్రతివాది

<u>దావా సమను</u>

పై నెంబరు దావాను ప్రతివాది ఇవ్వవలసిన ప్రోనోటు బాకీ రూ.3,43,733-00 వసూలు కోరి దాఖలు చేసి వుంటున్నారు. అట్టి దావాలో మీరు హాజరగుటకు గాను 08.10.2025 తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు ఖుద్దున గానీ వకీలు గారి ద్వారా గానీ తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున ఎక్స్పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 08.10.2025

//By Order of the Court//

జి.శ్రీనివాసులు, B.Com.,B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 448/2021

దొంతిరెడ్డి రంగారెడ్డి, S/o దుగ్గిరెడ్డి, డోర్ నెం.13/181, శ్రీనివాసపురం, ప్రొద్దుటూరు టవున్. ...వాది

Vs

కుత్తూరు చిన్న వెంకట సుబ్బయ్య, చనిపోయినందున వార్సులు : 2. కుత్తూరు సుమంత్, S/o లేట్ చిన్న వెంకటసుబ్బయ్య, 26 సం॥లు, డోర్నెం.8/559, గిడ్డంగివీధి, ప్రొద్దుటూరు టవున్. ...2వ ప్రతివాది

<u>2వ ప్రతివాదికి దావా సమను/</u>
<u>2వ రెస్పాండెంట్కు నోటీసు</u>

వాది పేరిట మీ తండ్రి గారు వ్రాసి ఇచ్చినటువంటి ప్రామిసరి నోట్ల బాకీని గురించి మీ తండ్రిగారు చనిపోయి నందున వాది నీపైన మరియు ఇతర ప్రతివాదులైన మీ తల్లి మరియు మీ తమ్ముడు పైన దావా దాఖలు చేసి యిందులో మీ తండ్రిగారి ఆస్తిని దావా తీర్పునకు ముందే జప్తి చేయవలెనని కోరి I.A.No.613/2021 పిటిషన్ దాఖలు చేసినాడు. యిందులో నీకు ఏదైనా ఆక్షేపణలు వున్న యెడల 10.09. 2025వ తేదీన పగలు గం.10.30 ని॥లకు పై తెలిపిన కోర్టు యందు హాజరై తెలుపుకొనవలెయును. లేనంతట నీ పరోక్షమున దావా మరియు I.A.No.613/2021 పిటిషన్ను తీర్మానించబడును.

సి. సుదర్శన్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కడప

I.P.No. 20/2025

1. సి. ఉదయభాస్కర్ రెడ్డి, తండ్రి సుబ్బరాయుడు, హిందూ, వయస్సు సుమారు 65 సం॥లు, డోర్ నెం.9/71, రెడ్డివారి వీధి, చెన్నూరు, కడప జిల్లా.

మరియు

1. బి.తులసి బాజీరావు, తండ్రి బి.విశ్వనాథ రావు, హిందూ, వయస్సు సుమారు 50 సం॥లు, మాడవారి వీధి, బందర్లంక, డా॥ బి.ఆర్. అంబేద్కర్ జిల్లా.
2. పి. అరుణాదేవి, W/o వెంకట సుబ్రమణ్యం శర్మ, హిందూ వయస్సు సుమారు 42 సం॥లు, అనిమెల గ్రామం, వీరపునాయునిపల్లె మం॥, వైఎస్ఆర్ జిల్లా.
3. పి.సుబ్రమణ్యం శర్మ, S/o పి.వెంకట సుబ్బయ్య, హిందూ, వయస్సు సుమారు 48 సం॥లు, అనిమెల గ్రామం, వీరపునాయునిపల్లె మండలం, వైఎస్ఆర్ జిల్లా.
4. సి.శివ శంకర గౌడ్, తండ్రి వెంకట సుబ్బయ్య, హిందూ, వయస్సు సుమారు 44 సం॥లు, డోర్ నెం.4/31-బి, పసురపాడు గ్రామం, నంద్యాల జిల్లా. పిన్: 518593.
5. పి.వినయ్ కుమార్ రెడ్డి, తండ్రి పి.శివారెడ్డి, హిందూ, వయస్సు సుమారు 29 సం॥లు, డోర్ నెం.12/274, Upstairs పొట్టి శ్రీరాములు వీధి, కడప సిటీ.
6. పి. భానుప్రియ, W/o వినయ్ కుమార్ రెడ్డి, వయస్సు సుమారు 24 సం॥లు, హిందూ, డోర్ నెం.12/274, Upstairs పొట్టి శ్రీరాములు వీధి, కడప సిటీ.

<u>నోటీసు</u>

పైప తెలిపిన పిటీషనరును ఇన్సాల్వెన్సీగా డిక్లేర్ పరచమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున యిందు విషయమై ఆక్షేపణలు ఉన్న ఎడల 10.09.2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు ఖుద్దున గానీ, వకీలు వారి ద్వారా గానీ పై కోర్టులో మనవి చేయవలసినది. లేనియడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయుదురని తెలియజేయడమైనది.

//కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు//

ఎమ్. నాగిరెడ్డి
పిటీషనరు తరపున న్యాయవాది, కడప.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No. 52/2025

Bukke Ramadasu Naik, Son of Bukke Chinna Subbarayudu, residing at Nagasani Palli Village, Khajipet Mandal, Kadapa District.

...Petitioner

Vs

1. Mude Venkatesh Naik, Son of Idaka Naik,
2. Mukke Lakshum Naik, Son of Bukke Dune Naik,
3. Bukke Raju Naik, Son of Dune Naik,
4. Bukke Sukke Naik (Magi Bai), Father's Name not known,
5. Mukke Venkata Swamy Naik, Son of Chandu Naik,
6. Mude Sreenu Naik, Son of Mude Lalu Naik,
7. Murali (Teacher), Son of Venkata Ramujdu,
8. Vartha Badri Naik, Son of Vartha Ame Naik,
9. Bukke Venkatesh Naik, Son of Hanuman Naik,
10. Mude Lakshumanna Naik, Son of Mude Hanuma Naik,
11. Bukke Ramanaiah Naik, Son of Bukke Chenna Subbarayudu Naik,

Respondents Nos.1 to 11 are residing at Lingapuram Village, Mylavaram Mandal, Kadapa District.

12. Mude Tavare Naik, Son of Lalu Naik,
13. Mukke Ramja Naik, Son of Kale Naik,
14. Mude Dorasanamma, Wife of Mude Raja Naik,
15. Mude Shankar Naik, Son of Mude Rama Naik,
16. Mude Rama Naik, Son of Rama Naik,
17. Mude Chandra Naik, Son of Mude Shukra Naik,
18. Mude Lakshum Naik, Son of Mude Shukre Naik,
19. Mude Thulasi Naik, Son of Mude Kote Naik,
20. Bukke Lakshumma Bai, Wife of Ramachandrudu Naik,
21. Bukke Lalamma, Wife of Bukke Balaji Naik,
22. Bukke Krishna Naik, Son of Ramla Naik,
23. Bukke Iyamavathi, wife of Latcha Naik,
24. Varthe Seenu Naik, Son of Seetharamaiah Naik,
25. Nude Siva Naik, Son of Mude Lalu Naik,
26. Perugu Machanic Balaiah, Son of Pedda Veeraiah,
27. L. Brahmaiah, Son of Bala Nagaiah,
28. Nakka Chinna Venkata Subbaiah, Son of Nakka Yentikalanna,
29. Nakka Pedda Venkata Subbaiah, Son of Nakka Subbaiah,
30. Lingala Gangulaiah, Son of Lingala Gangaiah,
31. Perugu Kondaiah, Son of Perugu Chinna Kondaiah,
32. Bayanaboina Sreeramulu, Son of B. Ramaiah,
33. Mude Krishna Naik, Son of Rama Naik,

Respondents Nos. 12 to 33 are residing at Nagasanipalli Village, S.T.Colony, Khajipet Mandal, Kadapa District.

...Respondents

<u>**GENERAL PUBLIC NOTICE**</u>

The above named Petitionr/Debtor filed the above I.P.No.52/2025 against the respondents to declare him as an insolvent and to discharge him. If the respondents or any other persons are having objections appeal before the above named court on 15-09-2025 at about 10.30 A.M., either in person or through your counsel. Failing which the matter will be decided as exparte.

//By Order of the Court//

K.V. RAMANA REDDY
Advocate,
KADAPA. Cell: 98852 02686